576) ఆహిరినాట/ఖరహరప్రియ

ప॥ అరుదరుదీగతి యహోబలేశ్వర। పొరిబొరి దాసులు పొగడుట యెట్లు॥

చ॥ యెదుట జింతించితివి హిరణ్యకశిపుని। అదెప్రహ్లాదుడు బంటగుటెట్లు।
కదిసిన రుద్రుని గర్వమడచితివి। గుదిగొని దివిజులు కొలుచుట యెట్టు॥

చ॥ ఘనసింహాకృతి గైకొని వుంటివి। యెనయగ గరి గాచినదెట్లు।
పవివడి కంబము పగుల వెడలితివి। మనుజులు పూజించి మరుగుట యెట్లు॥

చ॥ సరవితో వీర రసమున ముంచితివి। అరయగ శృంగారి వౌటెట్టు।
సిరివుర మెక్కెను శ్రీవెంకటాద్రిని। యిరవుగ నీతొడ యెక్కుట యెట్టు॥